
# రేషన్‌కార్డు

"ఒకసారి చెబితే బుద్ధుండాలి! గేటు దగ్గర వేలబడతావేంటి? క్యూలో నిలబడు" ఎటో చూస్తూ ఏదో లోకంలో పరాగ్గా ఆలోచిస్తున్న నరసమ్మను తట్టి కోప్పడుతూ అధికారాన్ని వెలగబెడుతున్నాడు గుమస్తా గురునాధం.

"ఎన్నిరోజులని నిలబడేది బాబూ! ఈ రోజుతో ఐదురోజుల నుంచి ఇదే పనైపాయె! మొగుడు, పెండ్లాము, పిల్లలం పనిమానుకొని ఈ పాడు కార్డు కోసం తిరగలేక చస్తుంటిమి! ఇక్కడకొస్తే క్యూలో అంటారు, తీరా క్యూలో నుంచి గేటు దగ్గరకు వచ్చేటప్పటికి ఈ రోజు టైమ్ అయిపోయింది అంటారు! ఇట్టా ఎన్ని రోజులు తిరిగేంబాబు? మీకేం జీతాలొత్తాయి వేళకు యింత తినడానికి. రెక్కాడంది డొక్కాడని మాబోటి పేదోళ్ల విషయం చూడండి బాబు".

"ఏంటి! క్యూలో వుండమంటే పెద్ద ఉపన్యాసమిస్తున్నావు? అంతగా వెయిట్ చేయలేకపోతే



వెళ్లిపోండి. అవ్వా కావాలి, బువ్వా కావాలంటే ఎట్టా కుదురుతుంది" ప్రజాసేవలో తరిస్తున్నట్టు పెత్తనం చలాయిస్తున్నాడు గురునాధం.

"ఉంటాం బాబు! ఉంటాం! మాబోటి పేదోళ్ల దగ్గరేకదా మీ అజమాయిషి! మీ సాధింపులు, వేధింపులు! నాలుగు రోజుల నుండి చూస్తున్నాను తెల్లగుడ్డల దొరలు ఇట్టే వచ్చి ఇట్టే కార్డు పట్టుకుపోతున్నారు గందా! అది మాకు ఎరుక లేదనుకొంటిరా!" అక్షరజ్ఞానమున్న నరసమ్మ ఆరా తీసిన విషయం అడిగింది.

"ఊళ్లో కొందరు మాకు చుట్టాలున్నారా ఏంటి? చాలా అతిగా వాగుతున్నావ్! ఎవరితో మాట్లాడుతున్నావో కాస్త కళ్లు తెరిచి మాట్లాడు! నీకు కార్డూ లేదు గీర్డూలేదు ఎవడితో చెప్పుకుంటావో చెప్పుకో పో" ఎదురుచెబితే అంతు చూస్తానన్నట్టు కోప్పడ్డాడు గురునాధం.

"మీరట్టా కోప్పడితే మేం ఎంతటోళ్లం బాబు. అదుగో నా మొగుడు పదిరోజుల నుంచి విసం జరం తగిలి నిలబడలేక కచ్చేరి చెట్టు కింద కూలబడి ఉన్నాడు. వాడ్ని కనిపెట్టుకొని ఇద్దరు పిల్లలూ. ఫొటో తీయడానికి మీరెప్పుడు పిలుస్తారని ఎదురుచూస్తూ; ఆకలితో అలమటిస్తున్నారు" ఉన్నమాట మాట్లాడడం లేనోళ్లకు తగదేమో అన్నట్టు దీనంగా చూసింది నరసమ్మ.

"ఫొటో తీయమంటే కెమెరా బాగులేదంటారు. కళ్ళు తీయమంటే కంప్యూటర్ బాగా లేదంటారు, కళ్లు తీసేక సంతకం పెట్టడానికి వస్తే పింటర్ బాగులేదు మళ్లీ రమ్మంటారు. ఏందయ్యా యిది? పనిచేసికోనివ్వరు, ఇక్కడ పనికానివ్వరు! ఊరి జనమంతా నిద్ర, ఆహారం మాని మీచుట్టూ పడుకోమంటారా ఏమి? నా ముందున్న పెద్దాయన వందరూపాయలు ఇస్తే అప్పటికప్పుడు ఒక్కరోజులో కార్డిచ్చారు. మేం ఎంతకాలం తిరగాలింక? అదైనా చెప్పండి? వెళ్లిపోతాం!" కాగితాల పూలు కొప్పులోపెట్టి, చేతికి వాచి పెట్టిన బ్రాందీ బెల్ట్ షాపు నడుపుకొనే కామాక్షి కోపంతో ఊగిపోతూ నిలదీసింది.

"దొంగసారా అమ్ముకునే దానివి నువ్వా శ్రీరంగ నీతులు చెబుతున్నావే! చాల్లేపోమ్మా! ఆఫీసర్‌గారితో ఇట్లాగేనా మాట్లాడేది" గుమస్తాగారి సానుభూతిని కొట్టేయడానికి కస్టమర్స్ మీదికి కాలుదువ్వుతున్నాడు అటెండర్ ఏడుకొండలు.

"ఏ పని చేసుకొంటే ఏందయ్యా? నీ పని నువ్వు చెయ్యి మరి. గవర్నమెంటు సొమ్ము తేరగా తినడంగాదు. దానికి నాయం చెయ్యి మరి. తెగ మాట్లాడుతున్నావ్" కఠినంగానే అంది కామాక్షి.

ఏంది బాబూ? పొద్దున్నే కాసేపు కనబడతావు. వచ్చిన వార్ని ఆమాట ఈమాట అని అంతుదొరక్కుండా ఎటుపోతావో ఏమో! నీవూ అనేటోడివేనా? క్యూలో గొణుగుతోంది ఓ గొంతుక.

"ఇట్టా అయితే మీరు పంపిణీకార్డు తీసుకున్నట్టే. ఈ సంవత్సరానికి రావు. ప్రతోడూ ఒకర్ని తప్పుబట్టేటోడే. నోరుందని మాట్టాడితే సరిపోతుందా ఏం? మమ్మల్నే అడిగేటోళ్లా? ఎప్పుడొస్తామో, ఎప్పుడుపోతామో! మా పని మాది! మమ్మల్ని అడిగేందుకు మా ఆఫీసర్లున్నారు. మీరు కాదు!" మాకూ మీకూ ఏ సంబంధం లేదన్నట్లు వాళ్ల విధుల్ని వివరించాడు ఏడుకొండలు.

* * *

వేసవి ఎండ తీవ్రంగా ఉంది. అప్పటికే

**కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి**

మధ్యాహ్నం ఒకటిన్నరయింది. ఇంటికిపోయి పొయ్యిలో నిప్పేయాలి. క్యూలో ఒకటే నెట్టుడు. ఎవడి తొందరవాడిది. పొద్దుటే చద్దినీళ్లు కూడా తాగని నరసమ్మకు కళ్లు తిరుగుతున్నాయి. క్యూలో నిలబడ్డ జనం ఆధారంతో ముందుకు జరుగుతోంది. గదిలోకి వెళ్లడానికి ఐదుగజాల దూరం ఉండగా చెట్టు కింద కూర్చున్న మొగుడ్ని, పిల్లల్ని కేకేసి క్యూలోకి రమ్మని సైగ చేసింది. పిల్లల సహాయంతో లేచి నుంచున్న 'పిచ్చయ్య' అడుగులో అడుగేసుకుంటూ "క్యూ" కేసి నడుస్తున్నాడు. ఇద్దరు పిల్లలూ తండ్రి వెనగ్గా వస్తున్నారు.

"పొద్దుట్నుంచి క్యూలో ఉన్నోళ్ల సంగతేటి? ఇప్పుడు ముగ్గురూ ఒకేసారి క్యూలోకొస్తే మేమంతా నెనక్కుపోమా?" అభ్యంతరం లేవ నెత్తారు నరసమ్మ వెనక నిలబడ్డవాళ్లు.

"ఆయనకు బాగాలేక చెట్టుకింద కూర్చోనున్నాడమ్మా! పొద్దుటి నుంచి నేనున్నాను కదమ్మా క్యూలో! బాగా లేనిమనిషి! మీరిట్టా అంటే ఎట్టాగా? ఇప్పటికి ఐదురోజుల నుంచి పని మానుకొని వస్తానే ఉన్నాము" కష్టాలని ఏకరువుపెట్టింది నరసమ్మ బతిమాలుతూ.

పిచ్చయ్య పిల్లతో వచ్చి నరసమ్మ ముందు క్యూలో చేరిపొయ్యాడు. "కళ్లు తిరుగుతున్నాయి. కడుపులో తిప్పినట్టుంది. నేను మరింత సేపు నిల్చోలేనే! కడుపులో మెత్తేమిలేకపోయే! టీ నీళ్లు తాగుదామన్నా పైసలు లేకపోయె! పనికి నువ్వూ పోకపోతివి, పిల్లల్నీ పోనీకపోతివి! నాకేమో అదేదో చికిన్‌గున్యా జరమనిరి. ఎట్టానే?" అశక్తతను ఏకరువు పెడుతున్నాడు పెళ్లాంతో పిచ్చయ్య.

"ఏదో ఈరోజుతో ఈ పీడ తెగదెంచుకొని పోదాంలె! ఎన్నిరోజులని ఈ పాడు కార్డు కోసం పడిగాపులు కాద్దాం? ఎప్పుడైనా బియ్యపు నూకలు ఇత్తారనే కదా? మన బాధ! కొద్దిగా ఓర్చుకోమరి" సర్దిచెబుతోంది భర్తకు నరసమ్మ!

నిండు వేసవి ఎండ. అప్పటికే 'టైం' రెండు గంటలు దాటింది. క్యూలో నెట్టుడు అధికమైంది. గేటు దగ్గర అటెండర్లు ముఖాలు చూసి జనాన్ని లోనికి పోనిస్తున్నారు. క్యూలో వచ్చిన వారిని కూడా వెనక్కు నెడుతున్నారు.

అరచేతిలో ప్రాణాలు పట్టుకొని భర్తని ఓచేత పట్టుకొని క్యూలో తోపిడికి తుఫాన్‌లో చెట్టులా వూగిపోతూ ముందుకు నడుస్తోంది నరసమ్మ. పిల్లలు నలిగిపోతూ ఎట్టాగమ్మా, తొక్కుతున్నారు! మేం ఉండలేం అంటూ ఏడుపు లంకించుకున్నారు.

ఇంకెంత సేపమ్మా... అదిగో గేటు దగ్గరకు వచ్చాం. ఈ రోజు ఫొటోలు తీయించుకొంటే - కళ్ళ ఫొటోలకు పదిరోజులతాలి వద్దాం. ఓపిగ్గా నడవండి! బుజ్జగిస్తూ నడుస్తోంది నరసమ్మ.

"త్వరగా రండి! టైం అయిపోయింది. అన్నానికి వెళ్ళాలి ఆఫీసర్లు" అంటూ తెలిసిన

"నా కొత్త పుస్తకాలు ఎవ్వరికీ ఇవ్వను! మీకు బుక్‌షాపుల్లో అవిప్పుడు దొరుకుతాయి కనుక!!

నా పాత పుస్తకాలు ఎవ్వరికీ ఇవ్వను! నాకు ఇప్పుడు అవి మళ్ళీ దొరకవు కనుక!!"

– సురేఖ, రాజమండ్రి

వాళ్ళకు కేకలేసి మరీ చెబుతున్నాడు ఏడు కొండలు.

క్యూలో నడిచే జనం కూటికి పేదలు కావచ్చు వినికిడికి పేదలు కారుకదా! 'ఏడు కొండలు' మాటలు విన్న క్యూలో జనం ఒక సారి క్యూలో నెట్టుడు మొదలెట్టారు. తోపిడి ఎక్కువైంది. క్యూలో నిలబడ్డ ముసలోళ్లు ఏడు పులు, పెడబొబ్బలూ పెడుతున్నారు. "బాబోయ్ చచ్చాం! ప్రాణం పోతోంది, ఊపిరాడడం లేదు" అంటూ కేకలు.

తొక్కిడి మరీ ఎక్కువైంది. క్యూలో నిలబడ్డ పిచ్చయ్య కళ్లు పచ్చంగా తిరిగిపోతూ, జనం కనపడడం లేదు. ఉన్నట్టుండి ఠపీమని కింద పడిపొయ్యాడు. నరసమ్మ వొడిసి పట్టుకునే లోపే వెనకజనం వంగివున్న నరసమ్మను, పిచ్చ య్యను తొక్కుకుంటూ ముందుకు పోతున్నారు. గేటుదగ్గర ఏడుకొండలు తనకు డబ్బులిచ్చిన వారిని ఇద్దర్ని లోనికి రానిచ్చి, గేటుకు అడ్డంగా నిలబడి జనాన్ని సత్తువకొద్దీ వెనక్కు తోస్తు న్నాడు. ముందుతోపిడి, వెనకతోపిడి... పిచ్చ య్యను నలగతొక్కారు. అరవడానికి శక్తి లేదు, అడ్డుకొనే శక్తిలేదు. కళ్లు తేలేసి పిచ్చయ్య జనం కాళ్ల కింద నలిగిపోతున్నాడు. అయ్యో చంపారు కదయ్యా నా మొగుణ్ని. దిక్కులేని చావుచచ్చా డు. కార్డూ వద్దు, గీర్డూ వద్దు బాబూ మమ్మల్ని కాస్త బయటకు పోనీయండి బతుకుతాం అంటూ నరసమ్మ కన్నీరెట్టుకొని శోకండాలు తీస్తోంది.

నెమలికన్ను నీరుగారితే వేటకాడికి ముద్దా? చుట్టూ చోద్యం చూస్తూ జనం, నిర్ధయగా అధి కారులు. జనం తొక్కిడిలో స్పృహ కోల్పోయిన పిచ్చయ్యను నరసమ్మ క్యూలో నుంచి పక్కకు వచ్చి చేతులుపట్టి బయటకు లాగుతున్నా జనం కాళ్ల మధ్య నుంచి ఊడిరావడం లేదు.

టీచర్ ఒక కుర్రాడి తల్లికి ఉత్తరం వ్రాసింది –

'మీ అబ్బాయి చాలా తెలివైనవాడు, బాగా చదువుతాడు. అయితే చాలా చిలిపి వాడు, టక్కరి. నన్ను ఏమి చేయమం టారు?

దానికి తల్లి సమాధానం వ్రాసింది–

మీకు తోచింది చేయండి. వాడికి తండ్రి పోలికలే వచ్చాయి. వాడి తండ్రితో నేనూ ఇవే ఇబ్బందులు పడుతున్నాను.

అయ్యో నా భర్త! అయ్యో నా భర్త! ప్రాణం పోతోంది! నేనేమి చేసేది భగవంతుడా అంటూ నెత్తిననోరు బెట్టుకొని ఏడుస్తున్న నరసమ్మ చివరిగా ప్రయత్నం చేసి జనంలోంచి భర్తను బయటకు లాగగలిగింది. నరసమ్మ కళ్లలోకి చూస్తూ పిచ్చయ్య దప్పిక దప్పిక అంటూ కళ్ళ తో సైగచేస్తున్నాడు... నీళ్ళకు పరుగెత్తిన నరసమ్మ సోడా తెచ్చేలోపుగానే పిచ్చయ్య ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది. 'రేషన్‌కార్డు రేస్' – పాపం... పేద పిచ్చయ్య ప్రాణాలు బలితీసుకొంది!

"ఏమి జనమో ఏమో!" క్యూలో నిలబడం డి! తొక్కిడి వద్దు, తొందరపడవద్దంటూ మేం వారిస్తూనే ఉన్నాం! వింటే కదా ఈ వెర్రిజనం" సానుభూతి నీతులు వల్లెవేస్తున్న గుమస్తా గురు నాథం, అటెండర్ ఏడుకొండలు మాటలువిన్న నరసమ్మ వేటుబడ్డ త్రాచులా కొరకొరా వాళ్ళ ముఖాల్లోకి చూసింది. కానీ ఏం లాభం? అన్యా యం చేసిన వాళ్ళు భస్మమైపోడానికి నరసమ్మ మునీశ్వరుని భార్యా కాదు, పతివ్రతల కోవలోకి చెందిందీ కాదు. కేవలం నిరుపేద, నిస్సహాయు రాలు. ●